నగరంలో వాల్ రైటింగ్‌ను చెరిపేస్తున్న బల్దియా సిబ్బంది

ఫ్లెక్సీలను తొలగించి తీసుకెళ్తున్న సిబ్బంది

రాజకీయ రాతలపై రంగుపడింది

వాల్ రైటింగ్స్ చెరిపేస్తున్న బల్దియా సిబ్బంది

ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియ షురూ

వరంగల్, అక్టోబర్ 10 : గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై రాజకీయ పార్టీల వాల్ రైటింగ్‌పై రంగు పడింది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో గ్రేటర్ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాలతో నగరంలో గోడలపై రాజకీయ పార్టీలు చేసిన పెయింటింగ్‌లను చెరిపివేస్తున్నారు. వాటిపై తెల్లరంగు వేస్తున్నారు. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో ప్రజారోగ్య, టౌన్ ప్లానింగ్ విభాగాల సిబ్బంది అధికార పార్టీతో పాటు విపక్ష పార్టీల రాతలను చెరిపేసే పనిలో నిమగ్నమయ్యారు. నగరంలో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సైతం తొలగించారు. పెద్ద పెద్ద హోర్డింగ్‌లపై ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ప్రకటనల ఫ్లెక్సీలను సైతం బల్దియా సిబ్బంది తొలగించారు. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల కోడ్‌ను పక్కా అమలు చేసే దిశలో అధికారులు అడుగులు వేస్తున్నారు.

ఉద్యోగులకు పురస్కారాలు అందజేస్తున్న డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్, డీఎం ధరమ్‌సింగ్

ఆర్టీసీ ప్రగతి చక్రం పురస్కారాలు ప్రదానం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : ఆర్టీసీలో అత్యంత ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు ప్రగతిచక్ర పురస్కార్ అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం హనుమకొండ డిపోలో నిర్వహించారు. డిపో మేనేజర్ బీ ధరమ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్ హాజరై ఉద్యోగులకు పురస్కారాలు, క్యాష్ ప్రైజ్‌లను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) సుల్తానా, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, ఉద్యోగులు రాజేశ్వరి, పాపారావు, కమ్రుద్దీన్, గుగులోత్ సజ్జన్‌నాయక్, భాస్కర్, వెంకటేశ్వర్లు, రాజేశ్వర్, సతీశ్, ప్రవళిక పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ధర్మసాగర్, అక్టోబర్ 10 : మండలంలోని మల్లక్‌పల్లె గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది తాటికాయల కొమురయ్య(80) అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ మునిగెల రాజు ముదిరాజ్ పరామర్శించారు. కొమురయ్య మృతదేహంపై పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కొన్నేళ్లుగా గ్రామ పంచాయతీ సిబ్బందిగా కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి సుధాకర్, వార్డు సభ్యుడు కానూరి రాజు, బిల్లా రవీందర్ రెడ్డి, రమ, మహేందర్, నవీన్, తాటికాయల చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, సదానందం పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ రాజు



జనగామ నియోజకవర్గ ముఖ్య నాయకులతో హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో గల క్లబ్‌హౌస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మంగళవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతు బంధు సమితి చైర్మన్, ఎమ్మెల్యే డా. టీ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లరి

ALLARI

చెప్పుకోండి

1. విఖ్యాత పెయింటింగ్ 'మోనాలిసా' రూపకర్త ఎవరు?
2. నవ బ్రహ్మ దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి?
3. ఆఫ్ఘనిస్తాన్ జాతీయ జంతువు ఏది?

పెద్దల మాట



రేపే చనిపోతున్నట్టు జీవించు! శాశ్వతంగా బతికి ఉంటానని భావించి జ్ఞానాన్ని సంపాదించు.

• మహాత్మా గాంధీ

కథ

ఐకమత్యం!

ఒక అడవిలో పలవల దుప్పి (పెద్ద కొమ్ములుండే దుప్పి) తన బుజ్జి కూనతో ఉండేది. కాలక్రమేణా కూనదుప్పి పెరిగి పెద్దదయ్యింది. దానికీ కొమ్ములు వచ్చాయి. 'నాకూ కొమ్ములున్నాయి కదా!' అని గర్వపడేది ఆ పిల్ల దుప్పి. ఒకరోజు తల్లి దుప్పి తన బిడ్డను పిలిచి.. ''ఈ అడవిలోని దుప్పులన్నిటికీ కొమ్ములు ఉన్నాయి. నీకు మాత్రం.. కొమ్ములతోపాటు గర్వం కూడా పెరిగింది. అందుకే, అందరితోనూ పోట్లాటకు దిగుతున్నావు. అలా మనలో మనం పోట్లాడుకుంటే.. వేరే జంతువులు మన బలహీనతను పట్టేసుకుంటాయి. మనకు ఇబ్బంది కలిగిస్తాయి. అదే.. మంచిగా, ఐకమత్యంతో ఉంటే అడవిలోని జంతువులన్నీ నీకు స్నేహితులు అవుతాయి!'' అంటూ మంచితనం, ఐకమత్యం గురించి వివరించింది.

అంతా విన్న పిల్ల దుప్పి.. ''సరేనమ్మా! నువ్వు చెప్పిన విషయం అర్థం చేసుకున్నాను'' అని తల్లితో చెప్పింది. ఒక రోజు మేత కోసం బయటికి వెళ్లింది పిల్ల దుప్పి. ఎదురుగా మరో పొగరుబోతు పిల్ల దుప్పి.. గొడవకు దిగింది. పిల్ల దుప్పికి తన తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి.. ''మిత్రమా! మనలో మనకు పోట్లాట ఎందుకు? హాయిగా ఆకులు తిందాం! చక్కగా ఆడుకుందాం!'' అని చెప్పింది. కానీ, ఆ పొగరు బోతు దుప్పి ఆ మాటలు వినలేదు. వేగంగా వచ్చి.. తన కొమ్ములతో పిల్ల దుప్పిని కుమ్మబోయింది. తనను తాను కాపాడుకునేందుకు పిల్ల దుప్పి కూడా తన కొమ్ములతో అడ్డుకుంది! ఆ పోట్లాటలో ఒకదాని కొమ్ముల్లో మరొకదాని కొమ్ములు ఇరుక్కుపోయాయి! అవి విడిపించుకునేందుకు అనేక విధాల ప్రయత్నించసాగాయి. వాటిని గమనించిన అడవి కుక్కలు.. తమకు ఆహారంగా రెండు దుప్పులు దొరికాయని సంబురపడ్డాయి. వేగంగా వాటివైపు రాసాగాయి. ఇదంతా చెట్టుమీద ఉన్న చింపాంజీ గమనిస్తూనే ఉంది. పెద్దగా అరుస్తూ వచ్చి.. వేటకుక్కలను తరిమేసింది. దుప్పుల దగ్గరికి వచ్చి.. వాటి కొమ్ములను వేరు చేసింది. ''పిల్ల దుప్పులూ! మీకు కొమ్ములు ఉన్నది.. శత్రువులనుంచి రక్షించుకోవడానికే. మీలో మీరు పోట్లాడుకోవడానికి కాదు. ఐకమత్యంగా ఉండకుండా.. ఇతర జంతువులకు ఆహారంగా మారుతున్నారు. ఇప్పటికైనా.. అందరూ కలిసిమెలిసి ఉండండి!'' అని హితబోధ చేసింది. చింపాంజీ మాటలను అర్థం చేసుకున్న రెండు పిల్ల దుప్పులూ.. కలిసి తమ తల్లుల దగ్గరికి వెళ్లాయి.

• కంచనపల్లి వెంకట కృష్ణారావు

పదసృష్టి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Bread

Ex : Read

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

పిటిక్ క్వాండ్స్



శ్రీజన్,
రాయల్పూర్.

జవాబులు
బొమ్మలు : 1. రంగుల్లో ఉన్నవి, 2. ఉంగరాలు, 3. ఎరుపు

తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 10 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.